
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసన

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన జరిగింది. కార్యక్రమానికి కె ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి దాసరి రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లకు నష్టం చేకూర్చే జిఒను విడుదల చేసిందని, దాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆ జిఒ వల్ల ఆ జిఒ కారు, ఆటో, లారీ , చివరికి టూ వీలర్లు నడిపే వారికి కూడా ప్రమాద దకరమన్నారు. ఎలాంటి విచారణలు లేకుండా ఏకపక్షంగాజైలు శిక్షలు జరిమానాలు విధి స్తార న్నారు. సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం జిఒ విడుదల చేసే సందర్భంలో ముందుగా ముసాయిదాని విడుదల చేసి చర్చకు పెట్టాలన్నారు. ఏకపక్షంగా జిఒ విడుదల చేయడం సరికాదన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జాయింట్ సెక్రెటరీ ఎవిఎస్ రావు ,ఎస్ కె రబ్బాని, ప్రచార కార్యదర్శి కె ఎస్ రావు, రిజయనల్ ఉపాధ్యక్షులు వేమూరి వెంకటేశ్వర్లు ,ఆటో యూనియన్ నాయకులు మాధవ్ పాల్గొన్నారు.




వైసిపి, టిడిపిలో హైటెన్షన్..!

టికెట్ల వ్యవహారంలో అంతా గోప్యం - అధినేతల పిలుపు కోసం ఎదురుచూపు

వైసిపి, టిడిపి నేతల్లో హైటెన్షన్ నెలకొంది. ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్దీ టికెట్ ఎవరిని వరిస్తాయో తెలియక ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని వైసిపి తొలి జాబితా మంగళవారం రాత్రి లేదా బుధవారం వస్తుందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. 30 టికెట్లలో కందుకూరు, గూడూరు నియోజకవర్గాలుంటాయని తెలుస్తోంది. టికెట్ల విషయంలో వైసిపిలోపాటు, టిడిపి మల్లగుల్లాలు పడుతోంది. ఎవరి పేరు ప్రకటిస్తే ఏం జరుగుతుందోననే భయం అందరిలో కనిపిస్తోంది. కొందరు టిడిపి నేతలు టికెట్ తమదేనని, గెలుపు తమదేనని అతివిశ్వాసంతో ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి జాబితా పండుగ తరువాత ప్రకటిస్తారని, వైసిపి త్వరలో పూర్తి చేస్తారని ఆపార్టీ నేతలంటున్నారు. ఇరుపార్టీలకు టికెట్ల విషయంలో హైటెన్షన్ నెలకొంది. మధ్యలో జనసేన, బిజెపి ఎదురుచూస్తున్నారు.





ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం వేగంగా అడుగులేస్తుంది. వైసిపి, టిడిపి అభ్యర్థుల ఎంపిక విషయంలో గందరగోళంగా ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొంటున్నారు. పది స్థానాల్లో విజయం తమదేనని ధీమాతో టిడిపి నేతలున్నారు. అభ్యర్థులను మార్పు చేయడం వల్ల ఎక్కువ స్థానాలు దక్కించుకోవచ్చునని వైసిపి నేతలు భావిస్తున్నారు. రెండు పార్టీలు అభ్యర్థుల విషయంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతు న్నాయి. అధినేతల దృష్టిలో పడేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఇరుపార్టీల అభ్యర్థులకు సంబంధించి సర్వేలు పూర్తి చేసి, సిద్ధం చేసుకున్నారు. ఎవరైతే విజయం సాధిస్తారోననే జాబితా ఆయా పార్టీల అధినేతల వద్ద సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రజల్లో లేని ఎంఎల్‌ఎలను మార్పు చేస్తానని చెప్పారు. ముగ్గురు ఎంఎల్‌ఎలు పార్టీకి దూరమైన విషయం తెలిసిందే. ఆస్థానాల్లో నెల్లూరు రూరల్ నుంచి ఆదాల ప్రభాకరరెడ్డి, ఉదయగిరి మేకపాటి రాజారెడ్డి, వెంకటగిరి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ఉదయగిరి, వెంకటగిరి అభ్యర్థుల విషయంలో ఇంకా స్పష్టత వచ్చినట్లు కనిపించడం లేదు. స్థానిక నేతల్లో విభేదాలతో ఆచీ తూచి వ్యవహరిస్తున్నారు. నెల్లూరు, కావలి, విషయంలోనూ సందిగ్ధత ఉంది. పి. అనిల్ కుమార్‌యాదవ్, రామ్‌కుమార్‌రెడ్డి విషయం లోనూ పార్టీ మార్పు చేయాలా అక్కడ నుండే పోటీ చేయించాలనా అనే మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. సర్వేపల్లి, ఆత్మకూరు. కోవూరు స్థానాల్లో అభ్యర్థులు దాదాపు ఖరారైనట్లు సమాచారం. గూడూరు స్థానం నుంచి వర ప్రసాద్ పేరును పక్కన పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. ఆ స్థానం నుంచి ప్రస్తుత ఆర్‌డిఒ కిరణ్‌కుమార్, ఎంఎల్‌సి మేరిగ మురళీ పేర్లు వినిపిస్తున్నాయి. మంగళవారం రాత్రి లేదా గురువారం జిల్లాలోని రెండు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీలో ఉంటానని ప్రకటించారు. టిడిపి విషయంలో నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పి.నారాయణ, గూడూరు పి. సునీల్‌కుమార్, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, సూళ్లూరుపేట, కోవూరు, కందుకూరు, ఎంపీ అభ్యర్థులతోపాటు, నెల్లూరు ఎంపి అభ్యర్థి విషయంలోనూ చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఎవరికి వారే తమదే టికెట్ అనే ధీమాలో ఉన్నారు. ఇప్పటికే సర్వే నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబునాయుడు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పండుగ తరువాత అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. వైసిపి, టిడిపి రెండు పార్టీలు అభ్యర్థుల విషయంలో తలలు పట్టుకుంటున్నారు. అభ్యర్థుల ప్రకటన తరువాత పార్టీలో పెద్ద ఎత్తున మార్పులు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

అంగన్‌వాడీలకు మద్దతుగా

వామపక్షాల భారీ ర్యాలీ, రాస్తారోకో



నెల్లూరులో ర్యాలీ చేస్తున్న వామపక్షాలు

ప్రజాశక్తి-నెల్లూరు : హామీలు అమలు చేయాలంటూ నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్ వాడీలపై ప్రభుత్వం 'ఎస్మా' ప్రయోగిస్తామంటూ బెదిరింపులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అంగన్‌వాడీలకు మద్దతుగా మంగళవారం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో రాస్తారోకో చేపట్టారు.తొలుత నగరంలోని ఎబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నేతృత్వం వహించారు. వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనకు గాంధీబొమ్మ సెంటర్లో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు పాల్గొని అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు సంఘీ భావం తెలిపారు. ఈ ప్రదర్శనను భగ్నం చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. అందులో భాగంగా రాస్తారోకో చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, రూరల్ సిఐటియు నాయకులు కిన్నెర కుమార్, ఐద్వా జిల్లా నాయకులు షేక్ మస్తాన్‌బీ, నగర నాయకురాలు కె.పద్మ, టి.శివకుమారిలను పోలీసులు అరెస్టు చేశారు. ఒకటో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. నేతల అరెస్టు సమాచారం తెలుసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. అరెస్టు చేసిన తమ నేతలను వదిలే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకూర్చున్నారు. దీంతో పోలీసులు అరెస్టు

పలువురు నాయకులు అరెస్టు, విడుదల

చేసిన నాయ కులను వదిలి పెట్టారు. అక్కడ నుంచి భారీ ప్రదర్శనగా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న 24 గంటల రిలే దీక్షా శిబిరానికి చేరుకున్నారు. వారికి సంఘీభావం తెలిపారు. తొలుత సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకుండా అంగన్ వాడీలు చేస్తున్న సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. పౌరహక్కుల సంఘం నాయకులు అబ్బయ్యరెడ్డి, ఎల్లంకి వెంకటేశ్వర్లు , ఐఎఫ్‌టియు నాయకులు లక్ష్మిరెడ్డి, సిఐటియు నాయ కులు కత్తి శ్రీనివాసులు, రైతు సంఘం సీనియర్ నాయ కులు చంద్ర రాజగోపాల్, డివైఎఫ్ఐ, ఆటో కార్మిక సంఘం, ఎస్ ఎఫ్ఐ, మున్సిపల్‌కార్మికులు, వృత్తి సాయ, రైతు, కౌలు రైతు సం ఘాల నాయకులు, పలు వురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు :ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించినా, విధుల నుంచి తొలగించినా హామీలు అమలు చేసే వరకూ పోరాటం ఆగదని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం చేస్తున్న దీక్షలకు సంఘీభావంగా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న 24 రిలే దీక్షలు మంగళవారం నాటికి 4వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో వెంకటాచలం అంగన్‌వాడీ కార్యకర్తలు సిహెచ్ ఉమా, టి.కామాక్షి, ఎం.శేషమ్మ, స్వర్ణలతలు ఇందుకూరుపేట ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ.సుగుణమ్మ, ఎం.పద్మమ్మ, బి.రాధిక, డి.గీతాదేవి, సృజన, మస్తానమ్మలు కూర్చున్నారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు,



నెల్లూరులో..



కందుకూరులో..

అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుజాతమ్మ, ఎస్‌కె రెహానాబేగం పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. తొలుత 33వ రోజు 24 గంటల రిలే దీక్షల కూర్చున్న అర్బన్ ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు కామాక్షి, రజని, మల్లెమ్మ, శైలమ్మ, రూరల్ ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సంపూర్ణ, నాగ భూషణమ్మ, రత్నమ్మ, ఆయాలు నాగలక్ష్మి వెంకమ్మలు దీక్షలు విరమించారు. దీక్షలనుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లా డారు. రిలే దీక్షలకు ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు, లాయర్స్ అసోసియేషన్ న్యాయ వాదులు, ఆటో యూనియన్ నాయకులు, ఆవాజ్ సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఎఐటియుసి నాయకులు, ఎఐటియు నాయకులు, పౌరహక్కుల సంఘం నాయకులు, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నాయకులు హాజరై తమ సంఘీభావం తెలిపారు.

కందుకూరు : 29వ రోజు కందుకూరులో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెను ఉద్దేశించి శిబిరం వద్ద యుటిఎఫ్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు , బోను బాబు మాట్లాడారు. 29 రోజులు సమ్మెకు గుర్తుగా ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు తోలి 29వ ఆకారంలో మానవ హారం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి , రహమతున్నిసా, ప్రాజెక్ట్ కమిటీ నాయ కులు సరస్వతి , ప్రభావతి, రాధా ,కేశవ కుమారి, సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి పాల్గొన్నారు. అంగన్‌వాడీల ఉద్యమానికి రూ. 1000 ఆర్థిక సాయం అందజేశారు. సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ ,ఎస్ పవన్ కుమార్ ,టి వెంకట్రావు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులో మంగళవారంకందుకూరు సబ్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరి గ్రామ సచివాలయాలలు, పోలింగ్ కేంద్రాలు, అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించారు. ఆమె ఉలవపాడు లోని 1వ సచివాలయాన్ని సందర్శిం చారు. కార్యాలయం పక్కన గల కోనేరులో నీరు అపరిశుభ్రంగా ఉండటం గమనించి వెంటనే చెత్తాచెదారం,నీటిని శుభ్రపరచాలని గ్రామ కార్యదర్శి బి. విజయమ్మను ఆదేశించారు. కార్యాలయంలోని రికార్డులను, హాజరు పుస్తకాలను ఆమె పరి శీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలు, పోలింగ్ పోలింగ్ కేంద్రాలను సంద ర్శించి పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ ఆర్. బ్రహ్మయ్య సచి వాలయ కార్యదర్శులు బి విజయమ్మ, రెవెన్యూ గ్రామకార్యదర్శి పేరయ్య, రిటైర్డ్ ఉద్యోగులు ఎస్టీ రామ్ కుమార్, బడితుల వెంకటేశ్వరరావు, ఎం మురళీకష్ణ, ఆవుల వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాస పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : శాంతి దూత, మానవీయ విలువలు ప్రబోధించిన బోధిసత్వ బుద్ధుని బోధనలు ప్రచురించిన బుద్ధ భూమి పత్రిక ఆవిష్కరణ చేయడం ఆనందకరమని ఎంఎల్ఎ మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. ఎంఎల్ఎ కార్యాల యంలో బుద్ధభూమి' జనవరి సంచికను మంగళవారం ఆవిష్కరించారు. గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, ఎ.ఎ.డి మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, క్రిస్టియన్ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ గోపనబోయిన నరసయ్య, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు చనమాల కోటేశ్వరరావు, టి.కె మ్యూజికల్ ఆర్గనైజర్ షేక్ యూసుఫ్ ఉన్నారు.

నేడు నీటి సరఫరా బంద్


ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో బుధవారం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద 12 ఏళ్ల కిందట స్కీము ప్రారంభించారు మోటర్లు , ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులకు మరమ్మతులకు గురయ్యాయి. వాటి స్థానంలో కొత్త మోటర్లు ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులు చేయనున్న నేపథ్యంలో నేడు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. 11న యథావిధిగా నీట సరఫరా జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని చుండి స్టేషన్‌కు సంబంధించి చుండి, అయ్యవారిపల్లె , రామ లింగపురం, పోలినేని చెరువు, కాకర్లపాలెం, మాలకొండ, గరుకుపాలెం గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ తెలిపారు. విద్యుత్ లైన్‌ను పక్కకు జరిపే నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

ఎంఎల్ఎ 'మానుగుంట'కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డిని చింతలపూడి సురేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. చింతలపూడి సురేష్‌ను కందుకూరు పట్టణ వైసిపి జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా సురేష్ తన స్నేహితులు, బంధువులు, నాయి బ్రాహ్మణ సంఘీలతో కలిసి ఎంఎల్‌ఎను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మహీధర్ రెడ్డి గెలుపుకి తన సాయి శక్తుల కషి చేస్తానని సురేష్ చెప్పారు. నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు ,నాయి బ్రాహ్మణ సంఘీయులు చింతలపూడి సుధాకర్ ,కరేటి స్బూరావు, గోనుగుంట వేణు, ద్రోణాదుల మాల్యాద్రి ఉన్నారు.



పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పొగాకు వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా ఆధ్వర్యంలో పొన్నలూరు, రెడ్డిపాలెం గ్రామాల్లో పొగాకు రైతులకు పొగాకు పంటలో క్యూరింగ్ తర్వాత తీసు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. చైన్ రామ్ మీనా మాట్లాడుతూ పక్వానికి వచ్చిన ఆకులనే రెలచాలన్నారు. ఆకు అల్లేటపుడు విధిగా తారుబల్లలు వాడాలన్నారు. బెరన్ లో సరిపడా కర్రలను మాత్రమే పెట్టాలని తెలిపారు. కురోమీటర్ కచ్చితంగా పెట్టాలని తెలిపారు. ఐ టి సి మేనేజర్ యశ్వంత్ మాట్లాడుతూ రసా యనిక ఎరువులు ,పురుగు మం దులు వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిపిఐ మేనేజర్ కే. కళ్యాణ్ మాట్లాడారు. పొగాకుబోర్డ్ ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర గారు రైతులు మరియు పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



10 స్థానాల్లో గెలిపించండి..

అభివృద్ధి ఏమిటో చూపిస్తాం : బీద

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని పెద్దలు, యువకులు, ప్రజలు ఆలోచన చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు డివిజన్ లో మైకా, సిలికా కొత్తగా క్వార్ట్జ్ ఖనిజ దోపిడీ యథేచ్ఛగా సాగుతుందన్నారు. గూడూరు ప్రాంతంలో వేమారెడ్డి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, పెళ్లేటి, సిద్ధారెడ్డి కుటుంబాలు స్వాతంత్ర్యానికి ముందునుంచే మైకా ఎక్స్ పోర్ట్ వ్యాపారం చేస్తున్నాయన్నారు. వైసీపీ నేత పోణకా శివకుమార్ రెడ్డి గతంలో టీడీపీలో ఉన్నప్పుడు సిలికా ఎగుమతి వ్యాపారం చేశారని, వైసీపీ పాలన లో నాయ కులుగా ఉన్న ఇలాంటి వారు ఎందరో దళారు లుగా మిగిలి పోయా రన్నారు. నల్ల పురెడ్డి కుటుం బీకులు తమ మైన్లలో తామే కూ లీలుగా మారారు. నేదురు మల్లి కుటుం బానికి మైకా గనులున్నా వాటిని స్వేచ్ఛగా నడుపుకునే పరిస్థితి లేదన్నారు. గనుల యజమానులు నేడు తమ మైన్లలో టన్నుల చొప్పున కమీషన్ తీసుకునే దుస్థితి లో ఉన్నారని, వైసీపీ నేతలు చెప్పిందే వేదం, ప్రశ్నించే హక్కు ధైర్యం రెండూ వారికి లేకుండా పోయాయన్నారు. గతంలో వ్యాపారులు, గనుల యజమానులు, ఆయా పెద్ద కుటుంబాలు వైసీపీ అధికారంలోకి రావాలని కోరుకున్నారని, . ప్రస్తుతం వారు ఫలితాలు అనుభవిస్తున్నారన్నారు. నెల్లూరులో పెద్ద కుటుంబాలుగా పేరుగాంచిన కుటుంబాలన్నీ ఇంకా వైసీపీలో కొనసాగడం అవసరమా? వైసీపీకి మద్దతు పై ఆయా కుటుంబాలు పునరాలోచించు కోవాలన్నారు. జిల్లాలోని పెద్ద పెద్ద కుటుంబాలు, ప్రముఖ రాజకీయనేతలు కూడా వైసీపీ పాలనలో తమకు జరిగిన అన్యాయం గ్రహించి, ప్రజలను చైతన్యం చేయాలని కోరుతున్నామన్నారు. విలేకర్ల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు టి. అనురాధ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పనబాక ధనలక్ష్మీ, అమలుల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నేత బీద రవిచంద్ర

హామీలు అమలు చేయాల్సిందే..!


15వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. మంగళవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అదే సమయంలో ఎస్మా చట్టాన్ని అంగన్‌వాడీలపై అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు, వామ పక్షపార్టీలు చేపట్టిన నిరసన ప్రదర్శనలో మున్సిపల్ కార్మికులు భాగస్వామ్య మైనారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె.పెంచలనర్సయ్య మాట్లాడారు. వైసిపి నాయకులు అధికారాన్ని చేజిక్కిం చుకొనేందుకు ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయాలని అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు, సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఇప్పటికే సమ్మెబాట పట్టారన్నారు. ఉద్యోగులకు మోపూరితమైె హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరిం చడంతోపాటు వాటిని అమలు చేయాలని కోరుతున్న ఉద్యోగులపట్ల నిర్లక్ష్యధోరణి అవలంభించడం సరికాదన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకుని చేసిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ కార్యదర్శులు కిన్నెర కుమార్, రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్, జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, పి సూర్యనారాయణ, శ్రీని వాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ,సుజాతమ్మ భాగ్యమ్మ, కొండమ్మ, అశోక్, ఆర్ఎం సునీల్, నాగేశ్వరరావు,ముని మోహన్ బాబు, బాలు, కష్ణ శ్రీనివాసులు, షబ్బీర్,మరియన్న, మహేష్,బాలాజీ, లోకేష్, రమేష్,డేనియల్ పాల్గొన్నారు.

కందుకూరు : గత ఏడు రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె ఉధృతం చేసి అయినా పరిష్కరించుకుంటామని ఎఐటియుసి, సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ బొమ్మ సెంటర్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను కొనసాగించారు. సమ్మె అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని పలుదపాలుగా చర్చలకు పిలిపించి పరిష్కారం చేయకపోవడం సరి కాదన్నారు. ఎఐటియుసి నాయకులు వై.ఆనంద మోహన్, మురళి, సిఐటియు నాయకులు ఎస్.ఏ గౌస్, ఎస్ పవన్ కుమార్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహేంద్ర, సిఐటియు మున్సిపల్ నాయకులు దార్ల శేషమ్మ, ఎద్దు కొండమ్మ పాల్గొన్నారు.



నెల్లూరులో నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



కందుకూరులో..

ముందస్తు సంక్రాంతి సంబరాలు

పొదలకూరు :పొదలకూరులోని సాంస్కతిక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా గాయత్రి విద్యామందిర్ నిలి చిందని జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక శ్రీ గాయత్రి విద్యా మందిర్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభ వంగా నిర్వహించారు. జెడ్‌పిటిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ప్రాంగణమంతా కల్లాపి చల్లి రంగవల్లికలతో నింపారు. చిన్నారులు సాంప్ర దాయ దుస్తుల్లో హాజరయ్యారు. ఆటపోటీలు, వ్యాసరచన పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వివరించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్ర మంలో కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడు కొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరావతి స్కూల్లో : పట్టణంలోని అమరావతి పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.కరెస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్లో : పొదలకూరు పట్టణంలోని నాగార్జున హైస్కూల్లో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ దుర్గ ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


'ఆక్స్‌ఫర్డ్'లో...

కందుకూరు : కందుకూరు పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో మంగళవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దు తదితర వేష ధారణలతో ప్రాంగణంలో అలరించారు. విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయానికి రైతులు ధాన్యపు రాసులతో, సుఖ సంతోషాలతో ఉంటారని అందరూ ఈ సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా ఆనం దోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లి కార్జున,నజీర్,సునీత ఉన్నారు.

ఉలవపాడు :ఉలవపాడులోని శ్రీ సాయి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవరం శేషమ్మ, ప్రిన్సిపాల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



పొదలకూరు గాయత్రి విద్యా మందిర్‌లో..



కందుకూరులో సంక్రాంతి జరుపుకుంటున్న విద్యార్థులు



భోగిమంటలు వేస్తున్న దృశ్యం

ఆదర్శప్రాయుడు 'అంబేద్కర్'

ప్రజాశక్తి-కందుకూరు :అంబేద్కర్ భావజాలం అందరికీ ఆదర్శప్రాయమని సబ్ కలెక్టర్ విద్యాదరి పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన అంబేద్కర్ సామాజిక న్యాయ సంవిధానం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన సభలో విద్యాదరి మాట్లాడారు. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా చర్చా కార్యక్రమం జరిగింది. సాహిత్య సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించారు. జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, కళ్యాణ భారతి అధ్యక్షుడు వి.వి.శేషయ్య,అన్నమయ్య కళా సమితి అధ్యక్షుడు ఇనకొల్లు మస్తానయ్య, మంచుపొగ కవి ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు,కవి సూరపోగు సహజానందం కవితా గానం చేశారు. పొనుగోటి ప్రభాకర్ అలంకార విజయకుమార్, నూతలపాటి రామారావు,నూకతోటి వరమ్మ అంబేద్కర్ పై పాటలు ఆలపించారు. పంది నరశింహం డప్పు వాయిస్తూ సంగీతం అందించారు. అంబేద్కర్ జీవితం.. సామాజిక న్యాయం అంశంపై గాండ్ల హరిప్రసాద్, గేరాచిరంజీవి, షేక్ అబ్దుల్లా పాలేటి సుచరిత, గోపనబోయిన నర్సయ్య, చనమాల కోటేశ్వరరావు,షేక్ రిజ్వాన్ తలారి ప్రసన్న కుమారి, రేణమాల అయ్యన్న, బిరుదుల సంధ్యారాణి తదితరులు సందేశాలు వినిపించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్ర పై ప్రదర్శించిన నత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. తొలుత టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినిల వందే మాతరం ప్రార్థనా గీతం తో సభ ప్రారంమైంది. డీఎల్ డిఓ, కమిషనర్ మనోహర్, ఎంపీడీవో విజయశేఖర్ మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ సమన్వయం చేశారు




గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతత్వ యోజన పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన 33 మంది గర్భవతులకి ప్రత్యేక వైద్య పరీక్షలు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రక్తహీనత ఉన్న వారికి ఐరన్ సుక్రోజు ఇంజక్షన్లు అందజేశారు. ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన సమావేశం గర్భవతులు ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు జరిగింది.గర్భిణులకు ప్రత్యేక భోజనం ఏర్పాట్లు చేశారు. ఏఎన్ఎంలు సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉలవపాడు :సామాజిక ఆరోగ్య కేంద్రం ఉలవపాడులో మంగళవారం పి ఎం ఎస్ ఎం లో భాగంగా గర్భిణులకు పండ్లు పంపిణీ చేసినట్లు వైద్యశాల సూపర్డెంట్ ఎం. ఐశ్వర్య తెలిపారు. ఆమె మాట్లాడుతూ వైద్యశాలలో డాక్టరు గీత గైకాలజిస్ట్, సర్జరీ డాక్టరు హరీష్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వైద్యశాల సిబ్బంది ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు :న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ అధికారులు బెదిరింపులు, ప్రలోభాలకు గురిచేసినప్పటికీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు పరిష్క రించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మెకు జన విజ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. 21 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నటువంటి వాసుదేవరావు అధికారుల ఒత్తిడికి తట్టుకోలేక బ్రెయిన్ స్ట్రోక్ గురై మరణించారని, దీనికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని జెఎసి నాయకులు పేర్కొన్నారు. సమగ్ర శిక్షలో ఇప్పటికే 7 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. విద్యాశాఖ మంత్రి తో చర్చలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఆ దిశగా చర్యలు లేవన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రజాసంఘాల నాయకులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి-కావలి : బిల్కిస్ బానుపై సామూహిక అత్యాచార కేసులో నిందితులను తిరిగి జైలుకు పంపాలని సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని కావలి ఐద్వా సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోద్రా సంఘటన తర్వాత గుజరాత్‌లో జరిగిన ముస్లిముల ఊచకోత, గ్యాంగ్ రేపులు హత్యాకాండలో అత్యంత దుర్మార్గంగా గర్భవతి అయిన ముస్లిం మహిళ బిల్కిస్ బానోను అత్యంతఘోరంగా గ్యాంగ్ రేప్ చేసి, కుటుంబంలోని బిడ్డను చంపి ఆమె ఇంటివారు 14 మందిని హత్యచేయగా, వారికి హైకోర్టు జీవిత ఖైదు విధించిందని తెలిపారు. కానీ "ఆజాదీకా అమృత్ మహోత్సవ్" పేరున ఆ రేపిస్ట్ హంతకులు 11మందిని గుజరాత్ బిజెపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సిఫారసుతో శిక్షను తగ్గించి, క్షమాభిక్షనిచ్చి 2022లో విడుదల చేసినప్పుడు బిజెపి అనుబంధ హిందూత్వ సంస్థలు రేపిస్ట్ హంతక ముఠా 11మందిని ఘనంగా స్వాగత సత్కారాలు చేసి తమ అమానుషత్వాన్ని బిజెపికి మహిళల కపట ప్రేమను స్పష్టం చేశాయన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంచేవిధంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పు స్ఫూర్తి నిచ్చాయన్నారు. జరిగిన అన్యాయాన్ని సహించి ఊరికే బిల్కిస్‌బానో పట్టుదలగా చేసిన పోరాటం మహిళలకు ఉత్తేజకరమన్నారు. ఆమెకు వెన్నంటి నిలిచిన భర్త బంధువులు, శ్రేయోభిలాషులు, మహిళాసంఘాలు అభినందనీయులని కొనియాడారు. ప్రకాశంలో సి.శారద (కన్వీనర్), ఎస్.ప్రభావతి (ప్రెసిడెంట్) నూర్జహాన్ (కార్యదర్శి), ఫాతిమా (ఉపకార్యదర్శి), నాగమణి, యశోద, సుజాత, అరుణ, విద్యావతి, పార్వతీశంకర్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వైసిపి నాయకులతో మేకపాటి సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలాల వారీగా జరిగే పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమావేశం విజయవంతానికి ఉదయగిరి మండల వైసిపి నాయకులతో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. మంగళవారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో వైసిపి నాయకుల చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండలం నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే సమావేశాన్ని మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొని సమావేశం విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి పెద్ద మస్తాన్, ఎస్పి వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్లి స్థాని, ఉప సర్పంచ్ ముత్తుజా, తదితర మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అభివృద్ధి శిలాఫలకం ధ్వంసం

- ఎస్ఐకు ఫిర్యాదు చేసిన నేతలు

ప్రజాశక్తి-కోవూరు



మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో 2018వ సంవత్సరంలో అప్పటి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ధ్వంసం చేసి చెత్తకుప్పలో పడవేశారని ఈ మేరకు పోతిరెడ్డిపాలెం గ్రామ దళిత నాయకుడు తిరుమూరు అశోక్ రెడ్డి మంగళవారం కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో పోలీసులు చొరవ తీసుకుని ధ్వంసం చేసిన వారిని పట్టుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెడతానని ఎస్ఐ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు యాదలపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కష్ణ ప్రసాద్, బాలరవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, జీవి. నాగరాజు, అన్నవరపు ప్రసాద్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా రాష్ట్రాల చూపు ఆంధ్రా వైపు

ప్రజాశక్తి-కోవూరు

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మిగతా రాష్ట్రాల సీఎంలు ఆదర్శంగా తీసుకుంటున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో మంగళవారం నియోజకవర్గంలో మొట్టమొదటి ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలు చేపట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలన్నీ ఒక్కటై ఎన్నికల్లో పోటీ చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం సింహంలా సింగిల్‌గా వస్తున్నారని ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం మరలా ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి కావాలని నిర్ణయించు కున్నారన్నారు. కార్యక్రమంలో నిరంజన్‌బాబురెడ్డి రాధా కష్టారెడ్డి, ఎంపిపి టి. పార్వతి, శ్రీలత, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు.

టిడిపిలో ఆనందరావు చేరిక

ప్రజాశక్తి-ఉదయగిరి



మాజీ ఎంఎల్‌ఏ బొల్లినేని వెంకటరామారావు సమక్షంలో మంగళవారం పాస్టర్ ఆనందరావు టిడిపిలో చేరారు. క్రైస్తవులంతా టిడిపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి సీనియర్ నేత పాస్టర్ ఆనందరావు మంగళవారం ఆయన నివాసంలో మాజీ ఎంఎల్‌ఏ బొల్లినేని వెంకట రామారావు సమక్షంలో 30 కుటుంబాల సభ్యులతో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకటరామారావు మాట్లాడుతూ ఆనందరావు పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని, వారి రాకను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు తెలిపారు. క్రైస్తవ సోదరీమణులు తనపై చూపుతున్న ఆదరాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. అధికారంలోకి రాగానే క్రైస్తవుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్, మండల నాయకులు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సాంఘిక ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం తెలుగుభాషా సేవా సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తమ క్యాలెండర్ చేరే విధంగా కృషి తీసుకుంటున్నట్లు వివరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న తెలుగుభాషా సేవాసమితి నాయకులు మాట్లాడుతూ ఇందులో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు సంబంధించి ప్రత్యేక క్యాలెండర్లను వివిధరీతిలో ముద్రించారని, పట్టణ ప్రజలకు అందజేసేందుకు వారి మతాలకు సంబంధించిన దేవుని చిత్రాలు, విశిష్ట గల ప్రార్థన స్థలాలు ముద్రించి ఉన్నట్లు తెలిపారు. తమ చేతల మీదుగా ఇలా క్యాలెండర్ ఆవిష్కరణ చేయించిన కంచి పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నామన్నారు. కార్యక్రమంలో సాంఘిక ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ సమ్మె



అనంతసాగరంలో...



కావలిలో...

ప్రజాశక్తి-అనంతసాగరం : ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద దీక్షా శిబిరంలో సావిత్రిబాయి పూలే సహచర ఉపాధ్యాయినీ ఫాతిమా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి అంగన్‌వాడీలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, వారికి చదువు పైన అభిరుచి కలిగించే విధంగా అంగన్‌వాడీలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి చేస్తున్న సమ్మెపై ఎస్మా జిఒ నెంబర్2 విడుదల చేసి సమ్మెను అణచివేయాలని చూడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల నాయకులతో చర్చలు జరిపి కనీస వేతనం పెంచి, గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. డిమాండ్ల సాధించేవరకూ సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మర్రిపాడు ఆవాజ్ మండల కార్యదర్శి రహమతుల్లా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీ, వెంకట సుబ్బమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మెలో 29వ రోజు మంగళవారం అంగన్‌వాడీలు వినూత్నంగా 29 అంకెలుగా కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, వ్యకాసం నాయకులు టి మాల్యాద్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు 29 రోజులుగా వాళ్ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలుకుపలుకు లేకుండా ఉండడం దారుణమన్నారు. పైపెచ్చు అంగన్‌వాడీలపై రకరకాలుగా నిర్బంధాలను ప్రయోగించడం దుర్మార్గమైన విషయమన్నారు. ముఖ్యమంత్రి నాడు పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన మాట ప్రకారం పక్క రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పిన మాటనే అమలు చేయమని నేడు అంగన్‌వాడీలు అడుగుతున్నారని తెలియజేశారు. పనికి తగిన వేతనం ఇవ్వాల్సి ఉన్న ఈ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను పనిలో పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. పనికి తగిన ఫలితం ఇవ్వమంటే ఈ ప్రభుత్వం నిర్బంధాలను ప్రయోగిస్తుందన్నారు. ఇలాంటి నిర్బంధాలకు ఉద్యమాలు ఆగవని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరహరి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వజ్రమ్మ, రఘురావమ్మ, సుభాషిని, విజయలత, పెంచలమ్మ, కళావతి, అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా, ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ సమ్మె కొనసాగుతున్నట్లు అంగన్‌వాడీలు ఉద్ఘాటించారు. అంగన్‌వాడీల సమ్మె మంగళవారంతో 29 రోజులు పూర్తయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలు అమలుపరచకుండా అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగిస్తామని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్‌మోహన్ రెడ్డి అంగన్‌వాడీల సమస్యలను గుర్తించి వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అదేవిధంగా సుప్రీంకోర్టు జిఒ ప్రకారం గ్రాడ్యుటీని అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిఐటియు గౌరవాధ్యక్షులు డేవిడ్ రాజు, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు, రమణమ్మ, షకీలా, సుప్రజ, ఎమ్‌డి గుల్జార్ బేగం, పుష్ప, విజయమ్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో మోకాళ్లపై కూర్చొని అంగన్‌వాడీల ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిడిపిఒ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు మోకాళ్లపై బైఠాయించి అభ్యర్థించారు. సమ్మెలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ 29రోజులుగా అంగన్‌వాడీలు ఆందోళన చేపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎస్మా జిఒ2 తీసుకురావడం దారుణమన్నారు. ఇలాంటి ఒత్తిళ్లకు తలవ్యాధి లేదని, ఎంతటికైనా అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల కోసం పోరాడతారని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలకు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో అంగన్‌వాడీలు విశ్వరూపం చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళలు ఆగ్రహించిన ఎన్నో ప్రభుత్వాలు కూలాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, చాంద్ బేగం, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలి..?

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సుగర్ ఫ్యాక్టరీలో కార్మిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి ఈ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా జీవించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోనె దయాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పోతిరెడ్డిపాలెం సుగర్ ఫ్యాక్టరీ ఎదుట తమకు రావాల్సిన జీతభత్యాలు, బకాయిల కోసం ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలు మంగళవారంకు మూడవరోజుకు చేరుకుంది. ఇప్పటికి ఈ విషయాన్ని ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికి కనీస వేతనాలు లేక 67 మంది కార్మికులు చనిపోయారన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యోగులకు కుటుంబ పోషణ లేక నరకయాతన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మిక ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నాయకులు గండవరపు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు శ్రీనివాసులు, మల్లికార్జున ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-సీతారామపురం



: జనవరి 3నుండి 9వ తేదీ వరకు ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగిన క్రీడల్లో సీతారామ పురానికి చెందిన రవిచంద్ర, మణికంఠ ప్రతిభ చూపించారు. సీతారామ పురంలోని పెద్ద కాలనీకి చెందిన పామనబోయిన చెన్నయ్య నెల్లూరులో ట్రాఫిక్ పోలీసుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన కుమారులైన రవిచంద్ర, మణికంఠలు ఢిల్లీలో జరిగిన జాతీయ క్రీడలకు ఆంధ్రప్రదేశ్ తరపు నుండి 200మీటర్ బేక్ స్ట్రోక్‌లో ఫైనల్‌కు చేరి ఫైనల్ పోటీలో 6వ ర్యాంక్, 9వ ర్యాంక్ సాధించారు.



పంటను పరిశీలిస్తున్న అధికారులు

పొగాకు బోర్డులో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డి.సి.పల్లి పొగాకు బోర్డులో మంగళవారం పొగాకు బోర్డ్ సెక్రెటరీ, బోర్డ్ రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు సందర్శించారు. వేలం కేంద్రంలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను పొగాకు వేలంకేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామని, పొగాకు రైతుల అభివృద్ధికి బోర్డు అన్నివిధాల సహాయపడుతుందన్నారు. పొగాకు పంటను, పొగాకు క్యూరింగ్‌ను పరిశీలించి పొగాకు రైతులకు తగు సూచనలుసలహాలు ఇచ్చారు. పొగాకు పంటలో సి.టి.ఆర్.ఐ. సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదు మేరకే ఉపయోగించాలన్నారు. పక్వానికి వచ్చిన ఆకును మాత్రమే రాల్చాలని, ఆకు అల్లేటప్పుడు తప్పకుండా తార్పాలిన్ పట్టలను ఉపయోగించాలని, క్యూరింగ్ చేసేటప్పుడు తప్పకుండా క్యూరో మీటర్‌ను వాడాలని, బ్యారెన్‌లో ఎక్కువ కర్రలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులను వీలైనంత తగ్గించుకొని పచ్చి రొట్ట, పశువుల ఎరువులను వాడుకోవాలని తెలిపారు. రైతులకు ఎచ్.డి.పి.ఇ. లింకు పైపులను సబ్సిడీతో అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, బోర్డ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి

"ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం" కింద డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం కావలి రాజీవ్‌నగర్ పి.హెచ్.సిలో గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ మేఘనాథ్ చౌదరి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమంతప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృమరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం ఉద్దేశమన్నారు. గర్భిణులకు అనేక వైద్య సలహాలిచ్చారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నారు. చికున్ గున్యా, స్వైన్ ఫ్ల్యూ, డెంగీ, కరోనా తదితర వ్యాధులపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పొలిక్ సిరప్‌లు కాల్సియం, విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



కావలిలో...



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-కావలి రూరల్ : మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె మంగళవారం 15వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గత 15 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం తమపై చాలా దారుణంగా వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట హామీలను అమలు చేయాలని కోరుతుంటే ముఖ్యమంత్రి చెప్పిన మాటను కూడా అమలు చేయకుండా పనికి తగిన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికులతో ఎక్కువ పనులు చేయిస్తుందని తెలియజేశారు. ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, పోలయ్య, ఒంగోలు రమేష్, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, చిన్నమ్మ, రాజేశ్వరి, అనిత, జ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని గత 15రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోవడం శోచనీయమని సిఐటియు గౌరవ అధ్యక్షులు డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు యథావిధిగా సమ్మె కొనసాగించారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. సమ్మె వద్దకు మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు చేరుకొని మున్సిపల్ కార్మికులతో చర్చలు నిర్వహించారు. సమ్మె విరమించి రావాలని కోరడంతో కార్మికుల నిరాకరించారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని కమిషనర్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, రూబెన్ , గురవయ్య, చిన్న బాబు, పాల్గొన్నారు.

ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొని నినాదాలు చేశారు. ఎఐటియుసి నాయకులు నాగరాజు, హాజరత్తయ్య, చెంచయ్య, కార్మికుల పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

ప్రజాశక్తి-జలదంకి

పేద ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపిడిఒ సింగయ్య పేర్కొన్నారు. మండలంలోని చోడవరం గ్రామం సచివాలయం ఆవరణంలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చోడవరం సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ, చోడవరం సచివాలయాల కన్వీనర్ వల్లంరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ బి సింగయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా ఎన్నో ఇబ్బందులు పడేవారనీ, అటువంటి ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలోని సచివాలయం ఆవరణంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులు దృష్ట్యా వారికి అవసరమైన వారికి టెస్టులను నిర్వహించి మందులను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు కనీ, విని, ఎరుగని ఎవరూ చేయలేని పనిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడన్నారు. ప్రజల ఆరోగ్యమే జగనన్న ఉద్దేశమన్నారు. కాబట్టి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగనన్నను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్ఏగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌సిసెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, అన్నవరం వైసిపి నాయకులు గుమ్మడి రమేష్, వైద్యాధికారులు: డాక్టర్ కె.రోహిత్, ఎమ్‌డి జనరల్ మెడిసిన్, (కావలి) డాక్టర్ ఎం.విజయశ్రీ, గైనకాలజిస్ట్ డాక్టర్ అమ్రిన్, గట్టుపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్, కంటి డాక్టర్ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, విఆర్‌ఒ మాలకొండయ్య, మెడికల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ సింగయ్య



నిరసన చేపడుతున్న కార్మికులు

104(2) సెక్షన్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కావలి

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐపిసి స్థానంలో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత బి.ఎన్.ఎస్. చట్టంలో 104(2) సెక్షన్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆర్.టి.సి. డిపో ఎదుట ఉద్యోగులు గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు సి.హెచ్. వెంకటేశ్వర్లు, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



వైసిపి పాలనలో పథకాలు ఎత్తివేత

ప్రజాశక్తి-కావలి : జగనన్న ప్రభుత్వం అంబేద్కర్‌ను అనుసరిస్తున్నామనడం సంక్షేమ పథకాలను ఎత్తివేయడమా అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఎస్‌సి కార్పొరేషన్, ఎస్‌టి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్ మూడు కార్పొరేషన్‌లు ఎత్తివేసి రూ.4500కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తే ఇతర పథకాలకు మళ్లించుకొని మూడు కార్పొరేషన్‌లను మూతవేసి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 27సంక్షేమ పథకాలను రద్దు చేసి దళితులను ఆర్థికంగా దెబ్బతీశాడని తెలియజేశారు. గత ప్రభుత్వం రూ.10లక్షలతో భూమి కొనుగోలు పథకాన్ని ప్రవేశపెట్టి, జిల్లా 500మందికి 500ఎకరాలు ఇస్తే జగన్ ప్రభుత్వం భూ పంపిణీ చేస్తానని పక్కా మోసం చేసిందన్నారు. తహశీల్దార్లు దళిత గిరిజనులకు 1బి, అడంగల్ ఇవ్వడం లేదని తెలిపారు. అల్లూరు తహశీల్దారు, బోగోలు తహశీల్దారు పట్టాలు సంగతి అడిగితే జగనన్నను అడగండని అన్నారని తెలియజేశారు. ఈ విధంగా ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా రాష్ట్రంలో 260మంది దళితులను ఊచకోతకోయడం ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. 863మంది దళిత గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారని ఆ కేసులను ఇప్పుడు ఎత్తివేస్తామనడం అబద్ధమన్నారు. ఎన్నికలు వస్తుండగా అంబేద్కర్ పేరుపై వారోత్సవాలు జరపడం దుర్మార్గమైన విషయమని, పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని తెలిపారు. ముక్కు మోహన్‌రావు, ఆలూరు బ్రహ్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, జెడ్డా వాసు, జి.రమేష్ పాల్గొన్నారు.



వైసిపి పాలనలో అరాచకాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్రంలో సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన పట్టణంలోని కావలి రోడ్డు ఎస్‌టి కాలనీలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రజాదీవెన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలియజేశారు. వివిధ వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిన ఘనుడు జగన్ అని ధ్వజమెత్తారు. ఎస్‌టి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మిస్తామని ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి కనెక్షన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు మాట్లాడుతూ జగన్‌ను నమ్మి ఓట్లు వేసి మోసపోయామని ఆ తప్పు మళ్లీ చేయబోమని టిడిపికి ఓట్లు వేసి గెలిపిస్తామని బొల్లినేనికి హామీనిచ్చారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మండల నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల సంతకాల సేకరణ



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జన్‌భాగీధరి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌డిఒ కె.మధులత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పలుసంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిస్ ప్లే బోర్డుపై సంతకాల చేసి తమ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఎంపిపి కేత.వేణుగోపాల్ రెడ్డి, కమిషనర్ బి.నాగేశ్వరరావు, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్.ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఎస్‌సిసెల్ మాజీ అధ్యక్షులు కొండా.వెంటేశ్వర్లు, రహీం, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ప్రసాద్, ఆర్.పెంచలయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, వాగాల శ్రీహరి, ఎస్.పెంచల నరసయ్య, రవీంద్ర, వై.పెంచలయ్యలు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని వెంగళరావ్ నగర్‌లో జన్‌భాగీదరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, సర్పంచ్ ఎం.తిరుపతి అధ్యక్షతన




ఉదయగిరిలో...

అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించి, సంతకాల సేకరణను చేపట్టారు. వైసిపి ప్రభుత్వం అమరావతిలో జనవరి 19వ తేదీన అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ చేపడుతున్న నేపథ్యంలో ప్రజలను భాగస్వాములను చేసేలా జన్‌భాగీధరి పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు బజారు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం తహశీల్దార్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో సామాజిక సమత సంకల్పం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ బోగోలు పంచాయతీలో సామాజిక న్యాయం పాటిస్తామని సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.



ప్రజాశక్తి-విడవలూరు : 19వ తేదీన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం గ్రామపెద్ద వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, జగదీష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ వేలము నోటీసు

సంగం మండలం, కొరిమెర్ల ఉత్తర చెరువులో చేపలు పట్టుకొనేందుకు బహిరంగ వేలము తే12-01-2024 ది మధ్యాహ్నం 3 గం॥లకు D.L.P.O. అనుమతి పొందిన వారిచే నిర్వహించ బడును. మద్దతు ధర రూ.29,000/- కాగా రూ.5,000/- డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవలసి ఉంది.

ఎం. సుధాకర్
పంచాయితి సెక్రటరీ, కొరిమెర్ల గ్రామ పంచాయితి
సంగం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

విజయవాడ నగర నడిబొడ్డున ఆంధ్రప్రదేశ్లోని వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహఆవిష్కరణ ఈనెల 19న జరగనున్నది. ఈ నేపథ్యంలో నెల్లూరులో మంగళవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి 32వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్తో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, స్థానిక కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ తదితరులు సమక్షంలో స్పెషల్ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు.



ఆనం రామనారాయణరెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు లోని సంతపేట లోని ఆయన స్వగహంలో మంగళవారం వెంకటగిరి నియోజక వర్గం శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, రచయిత మురళీమోహన్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర, ముందుస్తు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక స్పహ కలిగిన గొప్ప మనసున్న మంచి మనిషి ఆనం రామనారాయణ రెడ్డి సేవలను కొనియాడారు.

నేడు మెప్మా రీజినల్ లెవెల్ వర్క్ షాప్.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

స్థానిక మినీ బైపాస్ లోని రామ్మూర్తి నగర్లోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రీజినల్ లెవెల్ వర్క్ షాప్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీమతి బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడునని మెప్మా పీడీ డాక్టర్ రవీంద్ర తెలిపారు. మంగళవారం మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రధాన కార్యాలయం గుంటూరు నుంచి స్టేట్ మిషన్ మేనేజర్లు, అనంతపురం, సత్య సాయి, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య ,వైఎస్ఆర్ కడప, కర్నూల్ ,నంద్యాల, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 24వ డివిజన్ కనుపర్తిపాడు లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు ,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి 24వ డివిజన్ కనుపర్తిపాడు లో ప్రజలనుంచి మంచి స్పందన లభించింది.

అప్పులమయంగా రాష్ట్రం

-మాజీ మంత్రి పొంగూరు నారాయణ



ప్రచారం చేస్తున్న నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చిందని, అమాయక ప్రజలకు ఒక చేత్తో ఇచ్చి, రెండో చేత్తో పదింతలు లాగేసుకుంటున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆరోపించారు. నెల్లూరు నగరం 10 డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం ఆయన నిర్వహించారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికెళ్లి...టీడీపీ చేసిన అభివద్ధి తెలియజేస్తూ... గత ఐదేళ్లుగా వైసీపీ చేస్తోన్న అరా చకాలు... దౌర్జన్యాలు... దుర్మార్గాలు...దోపిడీలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆటో డ్రైవర్ సైతం తిడుతున్నారన్నారు.. ఒక చేత్తో ఇచ్చి... రెండో చేత్తో పదింతలు లాక్కుంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక స్థితి పెరిగేటట్టుగా పాలసీలు చేయాలన్నారు. ఏ ప్రభుత్వమైనా మనుగడ సాధించాలన్నా.. ముందుకు పోవాలన్నా...ప్రజల సంక్షేమం, ప్రజల ఆర్థిక అభివద్ధి ఆలోచించి ముందుకు సాగాలన్నారు. అంటే...ఆ అభివద్ధి చెందాలంటే రాష్ట్రంలో గానీ...ఆ జిల్లాలో కానీ...ఆ నియోజకవర్గంలో కానీ... పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు రాకపోతే ఆదాయం రాదన్నారు. పరిశ్రమలు తీసుకురాలేదని...టూరిజం అభివద్ధి చేయలేదని ఆరోపించారు. దీంతో మన నెత్తిపై జగన్మోహన్రెడ్డి రూ.13 లక్షల కోట్లు అప్పు భారాన్ని పెట్టేడాని విమర్శించారు. అది తీర్చాల్సిన బాధ్యత మనదేనన్నారు. చంద్రబాబ ునాయుడు ఇతర దేశాలు నుంచి మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంతో కషి చేశారన్నారు. చంద్రబాబు నాయుడు అనేక పరిశ్రమలు తీసుకు రావడం వల్లే... హైదరాబాద్ అంత అభివద్ధి జరిగిందన్నారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని... మళ్లీ చంద్రబాబునాయుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకు రావడం ఖాయ మన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, జిల్లా తెలుగు యూత్ అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు, 10వ డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ దాసరి మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు..



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సరళ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌత్ ఆములూరు పాఠశాలలో భారతదేశ సంస్కృతిని సాంప్రదాయాలను తెలియజేసే కులమతాలకు అతీతంగా అన్ని పండుగలు జరిపి విద్యార్థులకు భారతీయ సంస్కృతి పట్ల మక్కువను, దేశభక్తిని పెంచడం అభినందనీయ మన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా కషి చేస్తున్న ఉపాధ్యాయులను సరళ అభినందించారు. హెచ్ఎం అహ్మద్ బాషా మాట్లాడుతూ తెలుగువారు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటని చెప్పారు. ఈ పండుగను మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుము గా జరుపుకుంటారని తెలిపారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతిగా వి.గిరిజకుమారి, రెండో బహుమతి సిహెచ్. రమాదేవి, మూడో బహుమతి ఎం. ప్రవీణ, ఎం.శిల్ప గెలుచు కున్నారు. అనంతరం విద్యా ర్థులు పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసి సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ వి. గిరిజ కుమారి, ఉపాధ్యాయులు ఎం. మురళి, కె. వసంత లక్ష్మి, కె. హెప్సీ విద్యు ల్లత, బి. కష్ణవేణి గ్రామస్తులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం సంతోషకరం

ప్రజాశక్తి-కావలి

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో ఫైనాన్సింగ్ ఆఫ్ వీకర్ సెక్షన్లో తనకు డాక్టరేట్ ప్రదానం చేయడం అభినందనీయమని డాక్టర్ కాకాని మాల్యాద్రి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక "జర్నలిస్ట్ క్లబ్"లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాను ఎం కామ్, ఎంబిఎ, పిహెచ్డి చేసి ఉన్నానని, దానిలో భాగంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి వారి ఆధ్వర్యంలో కామర్స్ డిపార్ట్మెంట్లో పరిశోధనలో ఫైనాన్సింగ్ ఆఫ్ వీకర్ సెక్షన్లో డాక్టరేట్ ప్రదానం చేశారని, అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమది జలదంకి మండలం అన్నవరం గ్రామం అని అయితే చిన్న



మాట్లాడుతున్నడాక్టర్ కాకాని మాల్యాద్రి

వయసు నుంచే కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించానని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా తాను పినాకిని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నిరుద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాలలో వందలాది మందికి ఉపాధి కల్పన కల్పించామన్నారు. కరోనా సమయంలో కాకాని మాల్యాద్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా వైద్య సేవలు, వలస కార్మికులకు భోజన సదుపాయం కల్పించామన్నారు. దానికి అప్పట్లో జిల్లా కలెక్టర్ నుంచి బెస్ట్ ఎన్జిఒ అవార్డును కూడా ప్రదానం చేసినట్లు తెలిపారు. అలానే తనకు డాక్టరేట్ వచ్చిన స్ఫూర్తితో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. నిరుద్యోగులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్కు కావాల్సిన స్టడీ మెటీరియల్ ను కూడా తన ట్రస్టు ద్వారా ఉచితంగా అందిస్తానని తెలియజేశారు. ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్న మాలాంటి యువకులను రాజకీయ పార్టీలు కూడా గుర్తించి తమలాంటి వారిని ప్రోత్సహిస్తే ఎంఎల్ఎగా పోటీ చేసి, ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

నేటి నుంచి మండలస్థాయి పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటిల్లో భాగంగా బుధవారం నుండి మండలస్థాయి పోటీలు ప్రారంభమవుతాయని ఎంపిడిఒ ఐజాక్ప్రవీణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే క్రీడాకారులకు సమాచారం అందించినట్లు, ఉదయం 9గంటల నుండి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. 10, 11, 12 తేదీలలో నిర్వహించనున్న మండలస్థాయి క్రీడాపోటీలు ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ఎస్ఆర్జె డిగ్రీ కళాశాల మైదానాలలో జరుగుతాయని, మొత్తం 29 టీములు పోటీపడనున్నాయని వివరించారు. అదేవిధంగా 11, 12 తేదీలలో ఎస్ఆర్జె డిగ్రీ కళాశాలలో షటిల్ బ్యాడ్మింటన్ పోటిలు నిర్వహిస్తారని, ఈ పోటీలలో విజయం సాధించిన వారికి నియోజకవర్గ పోటీలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ప్రతిఒక్కరూ క్రీడాపోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పసుపులేటి దంపతులకు స్వాగతం

ప్రజాశక్తి-బిట్రగుంట

అల్లూరులో జరుగుతున్న పోలేరమ్మ వారి జాతరలో పసుపులేటి సుధాకర్ సుగుణమ్మ దంపతులను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి వారికి స్వాగతం పలికారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూ గాలని, కావలి అభివృద్ధి జరగాలని, నియోజకవర్గంలో పాడిపంటలు శస్యశ్యామలంగా ఉండి రైతులంతా ఆనందంగా గడపాలని కోరుకున్నారు. ఆలయ ఉత్సవాల కోసం మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారని తెలిపారు. ఆయనతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, కృష్ణ, పసుపులేటి యువసేన కార్యకర్తలు, తదితరులున్నారు.

దుస్తులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

ఒంగోలు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జె.అనితా రోజ్ రాణి, మురళి మోహన్ దంపతులు తమ వివాహ వార్సికోత్సవం సందర్భంగా మంగళవారం ఆదరణకేంద్రంలో అనాథ బాల, బాలికలకు దుస్తులు, ప్యాన్ వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా అనిత రోజ్రాణి మాట్లాడుతూ భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఆదరణ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానిలను అభినందిస్తున్నామన్నారు.



కందుకూరులో దుర్గంధం..

పేరుకుపోతున్న చెత్త -కార్మికుల సమ్మె ప్రభావం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో చెత్త పేరుకుపోతోంది. పట్టణంలోని ఏ వీధిలో చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇళ్లలో చెత్త తీసుకుపోయే వాళ్లు లేకపోవడంతో కాలువల్లో పడేస్తున్నారు. దీంతో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. దోమలు సైర విహారం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కందుకూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. సమ్మె కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. హోల్ యజమానుల బాధలు వర్ణనా తీతంగా ఉన్నాయి. సొంత ట్రాక్టర్ల, ఆటోలతో బయటకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమ సమస్యల పరిష్కారం అయితేనే సమ్మె విరమిస్తామని కార్మికులు చెబుతున్నారు. సమ్మెకు ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మద్దతు తెలుపుతున్నారు, సమ్మె ఇలాగే కొనసాగితే కందు కూరి పట్టణంలో చెత్తపేరుకుపోయి ప్రజల అనారోగ్యం పాలయ్యే అవకాశముంది.